

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవ తెలంగాణ - మిడ్జిల్

మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన తువుడా బాల్ రాజ్ మావిళ్ళజంగయ్య ఆకస్మికంగా మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆదివారం ఇరు కుటుంబాలకు 5,000 వేల చొప్పున మరియు సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి వెంకట్ రెడ్డి 3,000 చొప్పున మొత్తం16,000 రూపాయలను కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బరిగెల సుదర్శన్, నాయకులు వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్ కావాలి ఆంజనేయులు,నాయకులు ఆచారి,గంజిశేఖర్,నాగయ్య సురేష్, సాయిబాబా,వరుణ్, జంగయ్య,ప్రకాష్,వెంకటయ్య విజయ్‌నాయక్, సురేష్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

అమవినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



మహబూబ్‌నగర్

1

సోమవారం 7 ఆగస్టు 2023

గద్దర్ మరణం పేదలకు తీరని లోటు : కేవీపీఎస్

మహబూబ్ నగర్ : బాల్య దశ నుండి తుది శ్వాస వరకు కష్టజీవుల తరఫున కాళ్లకు గజ్జలు కట్టి గొంతు ఎత్తి ఆలపించిన ప్రముఖ ప్రజా గాయకుడు రచయిత, కవి,గుమ్మడి విఠల్ రావు గద్దర్ మరణం సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆదివారం ఈ మేరకు కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కావలి పరుశురాం, మీసాల కురుమయ్య లు ఆయన మృతి పట్ల ఘన నివాళులర్పించారు. గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలు తీరని లోటు అని వారు చెప్పారు.కుల వివక్ష అంటరానితనం అంతం చేయడం తోపాటు కులనిర్మూలన కోసం కృషి చేయడమే ఆయనకు మనం కల్పించే నిజమైన నివాళి అని చెప్పారు.

రంగులు మారుతున్న రాజకీయం


- సొంత పార్టీలోకి జూపల్లి కృష్ణారావు, కూచుకుల్ల రాజేష్
- ఉమ్మడి మహబూబ్ నగర్ లో ప్రధాన నాయకులు పార్టీ మారే అవకాశం
- ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది అసంతృప్తివాదుల రాజకీయ మార్పులు

నవ తెలంగాణ-
మహబూబ్ నాగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికలకు మరో రెండు నెలలు సమయం ఉండగానే రాజకీయ నాయకులు పార్టీలు మారే పనిలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుండి సైతం టికెట్ రానివారు ఇతర పార్టీల వైపు చూస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న వారికి అవకాశం రాకపోతే పార్టీలు మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గత ఎన్నికల్లో కొల్లాపూర్ నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత నాలుగున్నర సంవత్సరాలు బీఆర్ఎస్ లోనే ఉన్నారు. స్థానిక ఎన్నికల్లో సైతం తన సత్తా నిరూపించుకున్నారు. అయితే 2023 లో జరిగే ఎన్నికల్లో తనకు అవకాశం రాదనే నిర్ణయానికి వచ్చి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ద్వారా కండువా కప్పుకున్న తర్వాత శంషాబాద్ నుండి కొల్లాపూర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జూపల్లి కండువా కప్పుకోక ముందే అనేక మంది నాయకులతో చర్చలు జరిపారు. ఖమ్మం లో భారీ బహిరంగ సభ కంటే ముందే ఆత్మీయ సమ్మేళనం పేరుతో కొల్లాపూర్ నాగర్ కర్నూల్ వనపర్తి ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించి చర్చలు జరిపారు. ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి.

ఆయన బాటలో వనపర్తి జిల్లా పెద్దమందడి మండల ఎంపీపీ మేఘారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ లోకనాథ్ రెడ్డి సైతం పార్టీ మారే ప్రయత్నం చేశారు. తర్వాత ఎంపీపీ పార్టీ మారగా లోకనాథ్ రెడ్డి తిరిగి బిఆర్ఎస్లోకి వెళ్లిపోయారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసుకు చేరుకున్నారు. ఇతనికి రాజకీయ అనుభవంతో పాటు ప్రజా పునాది ఉంది. ఈయన పార్టీ మారడం ద్వారా కొడంగల్ రాజకీయాలలో మార్పు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మార్కెట్ చైర్మన్ గా పనిచేసిన అమర్ మున్సిపల్ చైర్ పర్సన్ రాధా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్‌లో వీరు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. అమర్ తమ్ముడు రఘు వ్యాపారం సైతం స్థానిక మంత్రి అడ్డుకున్నాడనే విమర్శలు న్నాయి. రాజకీయంగా మంత్రిని ఓడించాలన్న కారణంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటన చేశారు. గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాజకీయంగా ఇబ్బంది పెడుతున్నారన్న కారణంతో కాంగ్రెస్‌లో చేరారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రముఖ ఎమ్మెల్సీ కూచుకుల్ల కుమారుడు రాజేష్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి పోయారు దామోదర్ రెడ్డి కి ఎమ్మెల్సీగా ఆయనకు తగిన ప్రాధాన్య కూడా లేదన్న కారణంతో మీరు పార్టీ మారుతున్నారు. ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి పోలీసుల చేత దామోదర్ రెడ్డి మనుషులను ఇబ్బందులను పెడు తున్నారని విమర్శలున్నాయి. ఫోటో కాల్ పాటించకపోవడం తనకు అవమానం కలిగించిందని అందుకే కాంగ్రెస్ వైపు వచ్చారని తెలుస్తుంది.

కాంగ్రెస్ నాయకులు సైతం బిఆర్ఎస్ వైపు చూస్తున్నారు. తమకు అవకాశం రాకపోతే ఇతర పార్టీలోకి వెళ్తామని వారు బహిరంగంగానే చెబుతున్నారు. జడ్చర్లలో ఎర్రశేఖర్ అనిరుద్ రెడ్డి నాగర్ కర్నూల్ లో రాజేష్ రెడ్డి నాగం జనార్దన్ రెడ్డి కల్వకుర్తిలో వంశీచంద్ రెడ్డి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కొల్లాపూర్ లో కృష్ణారావు జగదీశ్వరరావు అభిలాష్ రావు వనపర్తిలో చిన్నారెడ్డి మెగారెడ్డిలు మహబూబ్నగర్లో ఓబేదుల కోత్వాల్ సంజీవ్ ముదిరాజ్ గద్వాలలో పటేల్ ప్రభాకర్ రెడ్డి సరిత తిరుపతయ్య తదితరులు పోటీ పడుతున్నారు. మరి కొద్ది రోజుల్లో శరవేగంగా రాజకీయాలు మారనున్నాయి.



అధికార పార్టీలో అవకాశాలు రానివారు ...తొమ్మిది సంవత్సరాలుగా పార్టీకి సేవ చేసినా వారికి సరైన గుర్తింపు లేని వారు స్థానిక ఎమ్మెల్యేలు రెండో శ్రేణి నాయకులను అణచివేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తమకు ఎమ్మెల్యే అవకాశం రాదన్న కారణంతో ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు పార్టీలు మారే పనిలో పడ్డారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి సైతం కాంగ్రెసులో చేరారు. మహబూబ్నగర్ మాజీ మార్కెట్ చైర్మన్ అమర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాధ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మారిపోయారు.



'స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించండి'



మహబూబ్ నగర్ : స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని స్కూల్ స్వీపర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. 42 రోజులుగా కావస్తున్న సమస్యలు ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి చూపడం లేదని ఆదివారం ధర్నా చౌక్ లో నిరాహార దీక్షలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే బాలగౌడ్ మాట్లాడుతూ 42 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే పట్టించుకోని ప్రభుత్వమని వారు విమర్శించారు. రూ.1623 మరికొందరికి రూ. 4000 రూపాయలు ఇవ్వడం అన్యాయమని వారు ఆరోపించారు. కనీస పనికి కనీసం వేతనం ఇవ్వాలని, నెలకు 27,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ వస్తే మన బ్రతుకులు మారుతాయని తెలంగాణ ఉద్యమంలో స్కూల్ స్వీపర్లు కూడా పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న నెలకు 4000 రూపాయలు 1623 రూపాయలు వాళ్ల కుటుంబాలు ఎలా గడుస్తాయని వారు విమర్శించారు. ఆరోగ్యం సీడించి తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది చనిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రయుడు, బాలరాజు, వెంకటయ్య నాగరాజు, రామస్వామి, నరసింహ గౌడ్, రక్త మాల జిల్లా ప్రధాన కార్యదర్శి బాల నాగయ్య రామలింగం రామచంద్రయ్య ఆంజనేయులు గౌడ్ శివమ్మ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఘన సన్మానం



మహబూబ్ నగర్ : ఇటీవల హైదరాబాద్‌లోని ఫలక్ నుమా లో నిర్వహి ంచిన జాతీయస్థాయి కరాటే పోటీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో కరాటే శిక్షణ పొందుతున్న కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ప్రతిభా చాటి పతకాలు సాధించిన విద్యార్థులను ఆదివారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింలు అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభా చాటడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. కరాటే శిక్షణ అందజేస్తున్న కింగ్ షోటోకాన్ ఫౌండర్ మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ ని అభినందించారు. మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీలలో సాయి ప్రణీత్ మొదటి బహుమతి, మహమ్మద్ సాబీర్ పాషా 12 ఏళ్ల కటాస్ విభాగంలో మొదటి బహుమతి, మహమ్మద్ పరాన్ అలీ అండర్-15 కటాస్ విభాగంలో మొదటి బహుమతి, మహమ్మద్ ఓవేజ్ అండర్-16 విభాగంలో మొదటి బహుమతి, మహమ్మద్ సోఫియా అలి అండర్-15 కటాస్ విభాగంలో ప్రథమ బహుమతి, మహమ్మద్ ముదసిర్ అండర్-15 కటాస్ విభాగంలో మొదటి బహుమతి, ఓవేజ్ అండర్-10 కటాస్ విభాగంలో మొదటి బహుమతి, మహమ్మద్ అమాన్ అలీ రెండో బహుమతి, సాయి శ్రీధర్ అండర్-8 కటాస్ విభాగంలో రెండో బహుమతి, మెహవిష్ ఖాన్ బాలికల కటాస్ విభాగంలో రెండో బహుమతి సాధించి పతకాలు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ కమిటీ చీఫ్ ప్యాట్రన్ లక్ష్మణ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రఫిక్ పటేల్, జనరల్ సెక్రెటరీ ఎం ఏ జాకీ , కోశాధికారి తిరుపతయ్య, కరాటే మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

9, 10న మహా ధర్నా

మహబూబ్‌నగర్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానా లను నిరసిస్తూ ఆగస్టు 9 10 తేదీల్లో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయా లని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ,ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూసీ తదితర సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నల్లవెల్లి కురుమూర్తి ,రాములు యాదవ్, రామ్మోహన్, వెంకటేశులు ,చెన్నయ్య మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా మహా పడవు మహా ధర్నా జిల్లా కేంద్రంలో 9వ తేదీ ,10 తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబుమియ, ఆంజనేయులు గౌడ్ ,రవి, మనోహర్ ,రమేష్ పాల్గొన్నారు.

గిరిజనులపై బీజేపీ కుట్ర : గిరిజన సంఘం

నవతెలంగాణ - రాజాపూర్

బీజేపీ కుట్రలో భాగమే సోయం బాబురావు వ్యాఖ్యలు సోయం బాబురావు ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి.గిరిజనుల ఐక్యతను భంగపరిచే ప్రయత్నం తెలంగాణలో మణిపూర్ లాంటి కుట్రలు.గిరిజనులు బీజేపీని బహిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్ తెలిపారు. తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని మణిపూర్ మారణ హోమం లాగానే ఆందోళన చేస్తామని ఆదిలాబాద్ పార్లమెంట్ బీజేపీ సభ్యులు సోయం బాబురావు ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ జడ్చర్ల గిరిజన సంఘం డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మ నాయక్. మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు ఎం దీప్ల నాయక్ మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధిపొందేందుకే ఇటువంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. బీజేపి పార్టీ అండదండలతోనే ప్రశాంతంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణలకు తెరలేపారని ఆరోపించారు. ఒకవైపు యావత్ దేశం బీజేపీ పాలిత మణిపూర్ మారణ హెూమంపై స్పందిస్తుంటే సోయం బాబురావు మాత్రం ఇక్కడ అటువంటి మరణ హెూమం తెలంగాణలో సృష్టిస్తామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. గిరిజన తెగల ప్రజలపై దాడులు,హత్యలు,మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారాలకు పాల్పడుతుంటే కనీసం ఖండించకూడా మతోన్మాదుల చేతిలో కీలుబొమ్మగా సోయం బాబురావు మారాడని విమర్శించారు. ఒకవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజన హక్కులకు భంగం కలిగే విధంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్న అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టెందుకు నిన్న పార్లంట్ లో చట్టం చేస్తే కనీసం పార్లమెంట్లో వ్యతిరేకించలేదని ఆరోపించారు. కేంద్రం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై గిరిజనులు పోరాడకుండా పక్కదారి పట్టించాలానే ఉద్దేశంతోనే బిజెపి పార్టీ ఇటువంటి కుట్రలు చేస్తున్నదని విమర్శించారు.లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని గతంలో ప్రధాని నరేంద్ర మోడీ గారికి 45 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యుల సంతకాలతో మెమరాండం ఇచ్చారని తెలిపారు.ఇప్పుడు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా,గిరిజన వ్యవారాల శాఖ మంత్రులకు మెమొరాండం ఇచ్చారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 1976లో ఎస్టీ జాబితాలో కలిపిన లంబాడీ గిరిజనులను తొలగించడం సాధ్యం కాదని సోయం బాబు రావు కు తెలిసినా ఆదివాసి గిరిజనులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకే బీజేపీ నాటకం ఆడుతోందన్నారు. సోయం బాబురావు వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సోయం బాబురావు వ్యాఖ్యలపై గిరిజన తెగల మధ్య ఘర్షణ జరుగుతే అందుకు బిజెపి పార్టీనే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. సోయం బాబురావు సభ్యత్వాన్ని రద్దు చేయాలని గిరిజన తెగల మధ్య ఘర్షణలను ఆపాలని బీజేపీ చేస్తున్న కుట్లను ప్రజలు వ్యతిరేకించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్ నరహరి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి : కేవీపీఎస్

జడ్చర్ల :సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కావలి పరుశురాం డిమాండ్ చేశారు. ఆది వారంనాడు జడ్చర్ల మండల కేంద్రంలోని బాలుర, బాలికల సంక్షేమ హాస్టల్స్ ను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కమిటీ వివిధ బాలురు బాలికల సంక్షేమ హాస్టల్ లను సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో ప్రారంభమై రెండు నెలలు అవుతున్న నేటికీ విద్యార్థులకు నోటి పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.హాస్టల్ స్థలంలో చెత్తాచెదారం పేరుకుపోవడం పారిశుద్ధ్య న్ని విస్మరించారని తెలిపారు. హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల విద్యార్థులు ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లకు ఎన్నో నిధులు కేటాయిస్తున్నామని కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తుందన్నారు. కనీసం హాస్టల్ కి ప్రహరీ గోడ కట్టించలే నీ దుర్భర పరిస్థితిలో వసతి గృహాలు నెలకొన్నాయని అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులు హాస్టల్లో మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడం ఉన్నవాటికి తలుపులు లేకపోవడం ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయకుండా నాచు పేరుకపోవడంతో విష జ్వరాలకు గురవుతున్నారన్నారు హాస్టల్ రూమ్ లో ఛార్జింగ్ లైట్లు లేకపోవడం ఉన్నవి కొన్ని పనిచేయకపోవడం వలన రాత్రి వేళల్లో విద్యార్థులు మలమూత్ర విసర్జనకు బయటకి రావడం వలన విష సర్పాల గుర్రై ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వాలు హాస్టల్ వార్డెన్లు అధికారులు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు సంక్షేమ హాస్టల్లో దళిత పేద విద్యార్థులు అభ్యాసనం చేయడం వల్లనే ప్రభుత్వాలు అధికారులు చిన్నచూపు చూస్తున్నాయని విమర్శించారు ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి కనీస వసతులు కల్పించాలని కోరారు లేనిచో హాస్టల్ విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జడ్చర్ల టౌన్ కార్యదర్శి నాగరాజు,జిల్లా నాయకులు శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్ జయంతి

మహబూబ్ నగర్ : తెలంగాణ మళ్లీ దశ ఉద్యమంలో ప్రవేసర్ జయశంకర్ పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పీకే నరసింహ అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదని వారు అన్నారు. 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడని, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడని. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడని తెలిపారు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమము లో అదనపుర్ ఎస్పీ రాములు , శ్రీనివాసులు, శ్రీను, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటయ్య సిబ్బంది పాల్గొన్నారు.

గండీడ్ : మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి,ఉద్యమస్ఫూర్తిదాత స్వరాష్ట్ర సాధనే ఊపిరిగా పోరాటాలు చేశాడని కొనియాడారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీపీ కొనిరె లక్ష్మయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య,రామచంద్రారెడ్డి,రమేష్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, ఎంపీడీవో లక్ష్మీదేవి, స్థానిక సర్పంచ్ లచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అనుమగళ్ల నరసింహులు, ఉప సర్పంచ్ అల్లే శ్రీను, కో ఆప్షన్ నెంబర్ ప్రతాప్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : మళ్లీ దశ ఉద్యమకర్త జయశంకర్ సార్ అని రాష్ట్ర ఏర్పడినంక ఆయన లేకపోవడం చాలా బాధాకరమని జెడ్పిటిసి శశిరేఖ బాలు ఎంపీపీ బరిగల సుదర్శన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామపంచాయతీలో సర్పంచుల ఆధ్వర్యంలో జంతికలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ మలి దశ ఉద్యమానికి మార్గదర్శి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారు అని తెలిపారు. జయంతి సందర్భంగా మిడ్జిల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మంగమ్మ శ్రీనివాసులు జంగారెడ్డి ,నారాయణరెడ్డి, ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు మండల గిర్దవర రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, ,నాయకులు,సురేష్,విజయ్ నాయక్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

- రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుడు ఎన్ పీ వెంకటేశ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుడు ఎన్ పీ వెంకటేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏఎస్ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మొదటి జాతీయస్థాయి కరాటే చాంపియన్షిప్ నిర్వహించారు. ఈ పోటీలకు కర్నూల్, హైదరాబాద్ తోపాటు పలు ప్రాంతాలకు చెందిన దాదాపు 300 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. కుమితే, కతాస్, లాంగ్ వెపన్ , షార్ట్ వెపన్, టీమ్ కతాస్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా కరాటే చాంపియన్షిప్ లో పాల్గొని పతకాలు సాధించారు. కరాటే 'చాంపియన్ షిప్ పోటీలను ఎన్ పీ వెంకటేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. జిల్లా విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి కరాటే టోర్నీల్లో రాణించాలని కోరారు. జాతీయస్థాయి కరాటే చాంపియన్షిప్ నిర్వహించిన శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కె.వెంకటేశ్ ను అభినందించారు. అనంతరం కరాటే చాంపియన్షిప్లో ప్రతిభచాటిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో కరాటే. టోర్నీ ఆర్గనైజర్ మాస్టర్ కె.వెంకటేశ్, భీమమ్మ సీపీఐ జిల్లా ఉపాధ్యక్షులు కోటకదిర నర్సింలు, ముత్యం గుర్తుస్వామి, రాంచంద్రయ్య, ప్రశాంతకుమార్, బాల్ లింగం, మాస్టర్ సత్యశంకర్, చందర్ రావు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కరాటే బ్లాక్ బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఆది వారం జీకే షోటోకాన్ కరాటే ఇండియా సీని యర్ మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్ జి.కృష్ణయ్య బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్ గా వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఫౌండర్ జి.కృష్ణయ్య మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు. జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే మార్షల్ ఆర్ట్‌లో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. జీకే షోటోకాన్ విద్యార్థులు జాతీయస్థాయిల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలు 50 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. వీరిలో 20 మంది విద్యార్థులు ఎల్లో, 10 మంది ఆరెంజ్, 12 మంది బ్లూబెల్టు. 8 మంది మెరూన్, 5 మంది బ్రౌన్ బెల్టులు, డబుల్ ప్రమోషన్‌లో షబ్బీర్, పర్ష నితిష్ సింహ, నిజా నౌషిన్, వినయ్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపీ రఘుపతి, ఖాజామైనదీన్, రామాంజనేయులు, మాస్టర్లు శివకుమార్, దామోదర్, అఖిలేశ్వర్రెడ్డి, పవన్, భవిత, మహిమాన్విత, కళ్యాణ్, రిష్విత్ తదితరులు పాల్గొన్నారు.

12న ఛలో హైదరాబాద్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సీపీఎస్ రద్దు చేయాలని ఆగస్టు 12న చలో హైదరాబాద్ కు ఉద్యోగ ఉపాధ్యాయులు భారీగా తరలి రావాలని జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆగస్టు సన్నాక సమావేశం నిర్వహించారు. ఉద్యోగులు వారి కాంటాక్ట్ లిస్టులో ఉన్న సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు మెసేజ్ పెట్టాలని ఫోన్లు చేయాలని అన్నారు. మండల బాధ్యులు జిల్లా బాధ్యులు పలు సూచనలను చేశారు. మీడియా ఇంచార్జ్, ఐటీ సెల్ కు కృష్ణ ప్రసాద్ బ్యాంక్ ఎంప్లాయ్ ని అందరి సమక్షంలో ఎన్నుకున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులను భారీ ఎత్తున చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలించాలని నాయకులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర, రాష్ట్ర ఐటీ సెల్ ఇంచార్జ్ గడ్డం వెంకటేష్, చీఫ్ అడ్వైజర్ వెంకటయ్య గౌడ్, స్టేట్ కల్చరల్ సెక్రెటరీ వెంకటేష్, జిల్లా నాయకులు మల్లేష్, రాఘవేందర్ రెడ్డి, కొండలరావు, షంషీర్, ఖాదర్, కృష్ణ ప్రసాద్, రమేష్ నాయక్, మండల నాయకులు రవి నాయక్, కేశవరెడ్డి, విజయ్ కుమార్, గంగయ్య శ్రీనివాస్, తదితర ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గద్దర్ మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

కవి ప్రజా గాయకుడు విప్లవ రచయిత గద్దర్ అలియాస్ విఠల్ రావు మృతి పట్ల మహబూబ్ నగర్ పీఎస్ఎం జిల్లా కమిటీ సంతాపం ప్రకటించినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా గద్దర్ గుండె సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీపీఐ(ఎం) పార్టీ చేపట్టిన మహాజన పాదయాత్ర, టి మాస్ వేదిక నిర్వహించిన అనేక వేదికలలో ఆయన పాల్గొని తన ఆటపాటలతో ప్రజలను చైతన్యవంతం చేశారని వారు తెలిపారు. అన్నగారిన వర్గాల కోసం అనేక పాటలు రాసి పాడి చైతన్యం చేయడంలో ఆయన ముందు ఉండేవారన్నారు. వెన్న ముక్కల్లో తూటా ఉన్నప్పటికీ లెక్కచేయకుండా ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన స్పందించే గుణం ఆయనది అని ఆయన గుర్తు చేశారు. కరువు, వెనకబడిన పాలమూరు జిల్లాకు అనేకసార్లు వచ్చి ఇక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు కష్టాల గురించి ఆయన అనేక వేదికలపై కాళ్లకు గజ్జలు కట్టి ఆడుతూ పాడుతూ ప్రపంచానికి తెలియజేశాడని ఆయన గుర్తు చేశారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమని వారు గుర్తు చేశారు.

మిడ్జిల్ : గద్దర్ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటు అని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంపత్ కుమార్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాలేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు గ్రామ గ్రామాన తన ఆటపాటలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించిన వ్యక్తి గద్దర్ అని తెలిపారు. 1947లో తూప్రాన్ లో జన్మించి ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజల చైతన్యం చేయడానికి, తన పాటలతో ప్రజల హృదయాలలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన మరణించిన ఆయన పాట ప్రజలు ఎప్పుడూ కూడా మర్చిపోరని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం శ్రమించి కష్టపడి పనిచేసే వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు సర్పంచ్ జంగయ్య, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, లంబాడికుల పోరాట సమితి శ్రీనివాస్ నాయక్, మల్లికార్జున్ రెడ్డి, ఆదాం జిల్లాప్రధాన ఉపాధ్యక్షులు ఉస్మాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, వీరయ్య, కృష్ణ, శివ, అంజిరెడ్డి, శ్యాము, శ్రీకాంత్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

తలుపునూరు గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో బదిలీ చేయాలి

నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండలంలో ఉన్న తల్పునూర్ గ్రామస్తులు ఆదివారం " గ్రామపంచాయతీలో " వనపర్తి జిల్లా నుంచి నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలని తల్పునూర్ గ్రామస్తులు తెలిపారు. తల్పునూర్ గ్రామానికి 15 కిలోమీటర్ల దగ్గర ఉన్న నాగర్ కర్నూల్ జిల్లాను కాదని, 30 కిలోమీటర్ల దూరం ఉన్న వనపర్తి జిల్లాలో కల్పించారు, మా గ్రామాన్ని వనపర్తి జిల్లా నుండి తొలగించి, నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామం బదిలీ విషయంలో ముందుండి గ్రామ ప్రజలకు మేలు కలిగే విధంగా నడుచుకోవాలని, గ్రామస్తులు, యువకులు, గ్రామ సర్పంచ్ ను, గ్రామ పెద్దలను డిమాండ్ చేశారు. ఇ సమావేశంలో సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఎంపిటిసి చిన్న కురుమతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, సింగల్ విండో డైరెక్టర్ ఉత్తమ్ రెడ్డి, గ్రామ మొత్తం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ కు

జన సమితి జిల్లా అధ్యక్షుడు సంతాపం

నవతెలంగాణ- వనపర్తి రూరల్



తన ఆట పాటలతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటంలో గద్దర్ కీలక పాత్ర పోషించారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా వీరు తెలంగాణమా అంటూ ప్రజల్లో తెలంగాణ ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన గద్దర్ లేని లోటు ఎవరు తీర్చలేరు వారికి తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా శాఖ పక్షాన ప్రగాఢ సంతాపం తెలియజేస్తుందని జిల్లా అధ్యక్షులు యంఏ. ఖాదర్ పాష తెలిపారు.

నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు పట్ల సంబురాలు

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండలం పాత జంగమయ్యపల్లి, వడ్డేవాట తండా నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పడిన సందర్భంగా గ్రామస్తులు సంబురాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ సారథ్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే అలవెంకటేశ్వర్ రెడ్డి కృషితో నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయని సంతోషిస్తూ కేసీఆర్, ఎమ్మెల్యే ఆల చిత్రపటాలకు పూలభిషేకం, నవధాన్యాల అభిషేకం, పాలాభిషేకం, వివిధ రకాల పండ్లు అభిషేకం చేశారు. ముందుగా భారీ ఊరేగింపుతో బాణా సంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత జంగంపల్లి గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు మహిళలు బిఆర్ఎస్ పార్టీ మన ప్రభుత్వం చిన్న గ్రామాలు అభివృద్ధి కావాలని అన్ని విధాలుగా వసతులు సమకూర్చాలని ఉద్దేశంతో మన ఊరు కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటు శుభ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి , మండల కోఆప్షన్ సభ్యులు అల్లా బాషా, సర్పంచ్ గాదం రాణి పరమేష్ ,మాజీ సి డి సి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామ్, శ్రీనుజి ,వికాస్ ,మహేష్, వార్డుమెంబర్లు, పాత జంగమయ్యపల్లి నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అక్రమ అరెస్టులు తగదు




నవతెలంగాణ వీపనగండ్ల

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పిలుపునివ్వడంతో మండల కేంద్రంలోని మండల ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్ పోలీసులు ముందస్తు అరెస్టు స్టేషన్ కి తరలించడం జరిగింది ఈ సందర్భంగా మండల ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని దీనికి నిరసనగా సంఘం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం చేత నాయకులను అరెస్టు చేయించడం శోచనీయమని వారు ఖండించారు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రారెడ్డి, కానిస్టేబుల్ సురేష్ తదితరులు ఉన్నారు

ఆత్మకూర్ :అమరచింత పట్టణంలో ఆదివారం ఉదయం విద్య సమస్యలపై పరిష్కరించాలని చలో అసెంబ్లీ బయలుదేరుతుండగా ఎస్ఎఫ్ఐ నాయకులను అమరచింత పోలీసులు అరెస్టు చేసి చేశారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అవినాష్, ఉపాధ్యక్షులు వినయ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం ప్రతి విద్యార్థికి ప్రశ్నించే హక్కు ఉందని ప్రశ్నించే గొంతుకలను ఆపుతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లా సహా కార్యదర్శి కే రాఘవ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం పైగా కాలం గడుస్తున్న స్కాలర్షిప్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేదని ,అలాగే రాష్ట్రంలో ఉన్న ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అలాగే ఇప్పటివరకు ఉన్న కేజీబీవీ పాఠశాలలో టీచర్లు కొరత ఉన్నదని దీనితో చాలా మంది విద్యార్థులు చదువుకు దూరమైతున్నారని అన్నారు.కావున ఖాళీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

యాదవుల హక్కుల కొసం పోరాటం చేద్దాం



నవతెలంగాణ- వనపర్తి

యాదవుల హక్కుల కోసం పోరాటం చేద్దామని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. యాదవుల జిల్లా సమావేశం ఆదివారం నిర్వహించాల్సి ఉండగా మాజీ కౌన్సిలర్ బుచ్చన్న అల్లుడు మోహన్ మూర్తి యాదవ్ అకాల మరణంతో వాయిదా పడింది. అనంతరం వనపర్తి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట్ యాదవ్ మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ముంచుకొస్తున్న ఈ తరుణంలో యాదవుల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వాటా కోసం ఉద్యమించాలనే లక్ష్యంతో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న యాదవ సంఘాలన్నిటిని ఏకతాటిపైకి తెచ్చి, మన జాతికి రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సమానత్వం సాధించే బాధ్యతతో యాదవ విద్యావంతుల వేదిక పోరాటం చేస్తున్నదన్నారు. యాదవులు, యాదవ ఉపకులాలు తెలుగునేలపైన 18 శాతం జనాభా ఉన్నదని గణాంకాలు చెబుతున్నాయని, కానీ జనాభా దామాషా పద్ధతిలో రాజకీయ ప్రాతినిధ్యంలో, ఆర్థిక అవకాశాల్లో, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక రంగాల్లో వెనుకబడ్డమని చెప్పారు. కావునా రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు యాదవులు, యాదవ ఉపకులాలకు 22 ఎమ్మెల్యే, 7 ఎమ్మెల్సీ, 5 ఎం.పి. సీట్లు ఇవ్వాలన్నారు. జన గణనలో కుల గణన వెంటనే చేపట్టాలన్నారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రాష్ట్ర బడ్జెట్లో యాదవులకు 18 శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలన్నారు. యాదవులు, యాదవ ఉపకులాలకు ఎస్.ఎస్.టి రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. మొదలగు డిమాండ్ల సాధనకోసం సమరశీల పోరాటాలు చేసి, యాదవ జాతి అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కమిటీ అధ్యక్షులు గా సతీష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి గా గురురాజ్ యాదవ్ ఉపాధ్యక్షులు గా శ్రీనివాస్ యాదవ్ లను నియమించారు. ఆకస్మికంగా మరణించిన మోహన్ మూర్తి యాదవ్ కు యాదవ సంఘం నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి వై రవికుమార్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైకాని బాలు యాదవ్, నాయకులు యాదయ్య యాదవ్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజన్న యాదవ్, భరత్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గురురాజ్ యాదవ్ పాల్గొన్నారు.

డీసీఎం ఆర్టీసీ బస్సు ఢీ : వ్యక్తి మృతి

- ఐదు మందికి గాయాలు

నవతెలంగాణ - పాన్‌గల్

ఫర్టిలైజర్ డీసీఎం వానము ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో టిపెర్ డ్రైవర్ మృతి ఆర్టీసీ ప్రయాణికులు సు లప గాయాలు జరిగిన సంఘటన వనపర్తి జిల్లా పాన్గల్ మండలం పరిధిలోని కేతేపల్లి గ్రామ శివారులో ఈ సంఘటన చోటు చేసుకున్నది. పానగల్ ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోన పా ధీర గ్రామానికి చెందిన మహేష్ 25 టిపెర్ డైవర్ హైదరాబాద్ నుండి డీసీఎంలో ఫర్టిలైజర్ తీసుకొని తెల్ల రాళ్లపల్లి వస్తుండగా కేతేపల్లి శివారులో కొల్లాపూర్ నుండి కేతేపల్లి కి ఆర్టీసీ బస్సు వస్తుండగా కేసర్ దగ్గర కేతపల్లి శివారులో జరిగింది. డీసీఎం ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో టిపెర్ డ్రైవర్ డ్రైవర్ మహేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పానగల్ ఎస్సై వేణు తెలిపారు. ఆర్టీసీ బస్సులో 27 మంది ప్రణికులు ఉండగా అందులో ఐదు మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు కావడం జరిగిందని ఎస్ఐ వేణుగోపాల్ తెలిపారు. కేసు నమోదు చేశామని వారు పేర్కొన్నారు.

తెలంగాణలో గెలుపు మళ్లీ మనదే

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలో గెలుపు మళ్లీ బీఆర్ఎస్ పార్టీ దేనిని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టించబోతున్నారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో పెబ్బేరు నాలుగో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, మరో 50 మందికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్నామన్నారు. తెలంగాణ అమలుచేస్తున్న పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలోనూ అమలుకావడం లేదన్నారు. అందుకే దేశమంతా తెలంగాణ అభివృద్ధి మీద దృష్టిసారించిందన్నారు. తెలంగాణ పథకాలు తమ రాష్ట్రాలలోనూ అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని మంత్రి చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్రంలో చోటు లేదన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రె స్వామి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపీ బాబు, అక్కల జ్యోతి, సుమతి, మాజీ ఎంపీటీసీ శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, బీఆర్ఎస్ నేతలు కట్ట శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ , శోభారాణి , మమత, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇంచార్జులకు సన్మానం



నవ తెలంగాణ- వనపర్తి రూరల్

మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వంశీదర్ రావును వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఘనంగా సన్మానించారు. భారత రాష్ట్ర సమితి మహారాష్ట్ర ఇన్చార్జిగా వంశీధర్ రావు ను ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు ఆదివారం నాడు హైదరాబాద్ లో మహారాష్ట్ర ఇన్చార్జిగా ఎన్నికైన వంశీధర్ రావు ను వనపర్తి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ గోపాల్పేట జడ్పిటిసి మండల భార్గవి కోటీశ్వర్ రెడ్డి సింగిల్ విండో వనపర్తి మాజీ ఉపాధ్యక్షులు రవి ప్రకాష్ రెడ్డి వంశీధర్ రావు స్నేహితులు వంశీధర్ రెడ్డి సంపత్ కుమార్ రెడ్డి గౌరవంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వంశీధర్ రావు గారు మాట్లాడుతూ భారత దేశంలో భారత రాష్ట్ర సమితి బలపడుతుందని మహారాష్ట్రలోని అన్ని నియోజకవర్గాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా 288 నియోజకవర్గాల కన్వీనర్లను నియమించడం జరిగిందన్నారు. వంశీధర్ రావు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని కొనియాడారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులు నిరంజన్ రెడ్డి ని అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ఘనత నిరంజన్ రెడ్డికి దక్కుతుందన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న కేసీఆర్ రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధి చెందిన ఇతర దేశాల మాదిరిగా తీర్చిదిద్దుతారని ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని ఆయనను కొనియాడారు.

పిల్లలు, గర్భిణులకు మిషన్ ఇంద్రధనస్సు

నవ తెలంగాణ- వనపర్తి

పిల్లలు గర్భిణులకు మిషన్ ఇంద్రధనస్సు పూర్తి స్థాయిలో టీకాలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పరిమళ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వేయించని టీకాలన్నీ వేయించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. మొత్తం 12 రకాల టీకాలు ఉంటాయని తెలిపారు. టీకాలన్నీ తీసుకోవడం ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు ఎదుగుదలకు ఉపయోగపడు తుందన్నారు. టీబీ, డిఫ్తీరియా (కంఠ సర్పి), పెర్టోసిస్ (కోరింత దగ్గు), నియోనేటల్ నెటనస్, (శిశు ధనుర్వాతం), మీజిల్స్ రూబెల్లా, మొదలగు వ్యాక్సిన్లు వేస్తారన్నారు. మొదటి రౌండ్ టీకాలను ఆగస్టు 7వ తేదీ నుంచి 12వ తారీకు వరకు వేస్తారని తెలిపారు. రెండో రౌండ్ టీకాలను సెప్టెంబర్ 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు టీకాలు ఇస్తారని తెలిపారు. మూడో రౌండ్ టీకాలను అక్టోబర్ 9వ తేదీ నుంచి 16వ తేదీ వరకు వేస్తారన్నారు. ఈ టీకాలను వేసిన తర్వాత యు విన్ యాప్ లో నమోదు చేస్తారని పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో ఈ టీకాలు వేయించుకొని వారి సంఖ్య జీరో నుంచి ఐదేళ్ల లోపు పిల్లలు 1114 మంది, 351 మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని తెలిపారు. ఇటుక బట్టీలు దగ్గర, సంచార జాతుల గుడిసెల దగ్గర తప్పకుండా ఈ టీకాలు వేయించాలని తెలిపారు. ఈ టీకాలు వేయించడం ద్వారా పిల్లల పాదాలను కాపాడవచ్చు అన్నారు. అంటువాదుల నివారించడానికి రోగ నిరోధక శక్తి పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ టీకాలు వేయించిన తర్వాత పిల్లలకు ఏమైనా దుష్పరిణామాలు అరగంటసేపు పరిశీలిస్తారని పేర్కొన్నారు. పిల్లలకు అన్ని రకాల టీకాలు వేయించేందుకు దగ్గరలోని ఏఎన్ఎం సంప్రదించాలని సూచించారు.

జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాటం చేసి మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు అదనపు కలెక్టర్ పూలమాల తో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఒక గొప్ప విద్యావేత్త అని వరంగల్ యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా పని చేశారని. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో ముల్కీ ఉద్యమంలో చురుకుగా పాల్గొని మలి దశ ఉద్యమం వరకు తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా ఉంచేందుకు కృషి చేశారని ఆయనను కొనియాడారు. మలిదశ ఉద్యమంలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు కు సలహాలు సూచనలు చేస్తూ ఉద్యమాన్ని తీవ్రం చేయడంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ సాధించాక విప్లవాత్మకమైన అభివృద్ధిని సాధించాలని ఆయన ఆకాంక్షించారని. ప్రొఫెసర్ ఆశయాలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అవే వారికి ఇచ్చే నిజమయిన నివాళి అని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ రెడ్డి కలెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వనపర్తి : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని శంకర్ గంజ్ జయశంకర్ కాంప్లెక్స్ దగ్గర సంతోష్ ఆచారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వరాచారి .బ్రహ్మంగారి దేవాలయ కమిటీ చైర్మన్ వి చెన్నయ్య చారి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర నాయకులు ఎన్. సత్యనారాయణ చారి, ఎన్. మాధవాచారి.డి .రాము ఆచారి స్వర్ణకార సంఘ అధ్యక్షులు.మోహనా చారి కార్యదర్శి .రమేష్ ఆచారి. భాస్కరాచారి. బులియన్ మర్చంట్ కోశాధికారి. ఆవుల శ్రీనివాస్. సీనియర్ స్వర్ణకార సభ్యుడు .సుదర్శన చారి. యాదగిరి ఆచారి. పాల్గొన్నారు.

పెబ్బేరు : ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పెబ్బేరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రతి ఆదివారం 10 గంటల 10 నిమిషాలకు 10 నిమిషాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని మురికి కాలువలను దోమల అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్, మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్- చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్,మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, చిన్న ఎల్లారెడ్డి, పట్టణ నాయకులు సత్యనారాయణ, మేనేజర్ గణేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ యోగేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోట:కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు పొగాకు విశ్వేశ్వర్ మాట్లాడుతూ..ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సాధించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి.. ఆనాడు ఉద్యమ నేత ప్రస్తుత సీఎం కేసీఆర్‌కు బాసటగా నిలిచారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మతో పాటు పట్టణ అధ్యక్షుడు బాబు రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం నాయకులు శ్రీనుజీ,మున్సిపల్ కౌన్సిలర్లు కొండా రెడ్డి,పద్మ అయ్యన్న,మహేశ్వరి రాములు యాదవ్,ఖాజ మైనోద్దీన్,రామ్మోహన్ రెడ్డి,ఎరు కలి తిరుపతయ్య,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్,తహేసీన్ వహీద్



అలీ,పట్టణ ఉపాధ్యక్షులు బాబా, పట్టణ ప్రధాన కార్యదర్శి తాహేర్ బాబా,పట్టణ మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ సాజిద్ అలీ,బి ఆర్ఎస్ నాయకులు కిరణ్ మాదిగ,వినోద్ సాగర్,మాధవ రెడ్డి, 6వ వార్డు రవికుమార్,ఆర్పీఐ దామోదర్ రెడ్డి,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,మున్సిపల్ ఆర్పి లు సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు అమరచింత పట్టణాలలో వివిధ ప్రదేశాలలో ప్రొఫెసర్ కీర్తిశేషులు భూపాలపల్లి జయశంకర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు ఘనంగా జరుపుకోవడం జరిగింది, మండల కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు ఇట్టి కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ విజయభాస్కర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగరాజు మునిసిపల్ సిబ్బంది మండల రెవెన్యూ కార్యాలయం నందు నాగేంద్రప్రసాద్ నయుం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అమరచింతలు మండల పరిషత్ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు పట్టణంలోని ప్రధాన వీధిలో గల జయశంకర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగమ్మా నాగభూషణం టిఆర్ఎస్ నాయకులు ఎస్ ఏ రాజు, రాజేందర్ సింగ్, టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు, టిఆర్ఎస్ ఎస్సి సెల్ నాయకులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జూనియర్ అసిస్టెంట్ రాఘవేందర్ పూల మాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు కార్యక్రమంలో ఆర్ ఐ కురుమూర్తి, తహసీల్దార్ సిబ్బంది మధు తదితరులు పాల్గొన్నారు





దళిత హక్కుల సమితి నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో వర్తక సంఘ భవనంలో రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రవీందర్ ఒక ప్రకటనలు పేర్కొన్నారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా మసప్ప, ప్రధాన కార్యదర్శిగా ఏ రవీందర్, ఉపాధ్యక్షుడిగా ఎర్ర కుర్మయ్య(వనపర్తి) భూతగాళ్ల పెంటయ్య(పాన్గల్)సహాయ కార్యదర్శిగా ఇజ్రాయిల్ (అమర్ చింత) కోశాధికారిగా డి కురుమయ్య(కేతేపల్లి) వీరితోపాటు ఏడుగురుని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.

వీపనగండ్ల ఎస్సైగా రవి ప్రకాష్

నవతెలంగాణ - వీపనగండ్ల

వీపనగండ్ల మండల ఎస్సైగా పోలీస్ పోలీస్ స్టేషన్లో రవి ప్రకాష్ పదవి బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేస్తున్న గతంలో ఉన్న ఎస్సై రామన్ గౌడ్ బదిలీపై వెళ్లారు. ఎస్ఐ రవి ప్రకాష్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టాపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు 6న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టాపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ ధర్నాకు బీ కృష్ణ మద్దతు తెలుపుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల యొక్క న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలన్నారు. ఉద్యమ సమయంలో ఉపాధ్యాయుల యొక్క పాత్ర చాలా కీలకమైనదని దృష్టిలో ఉంచుకొని వారి యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ గౌడ్, నరేష్, విష్ణు సాగర్ ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, అన్ని మండలాల అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు..

పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

నవతెలంగాణ- పెబ్బేరు



మంత్రి కేటీఆర్ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వనపర్తి కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సండే ఉదయం పది గంటలకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు పురపాలక కేంద్రంలో రెండో వార్డులో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేస్తున్న రెండో వార్డు కౌన్సిలర్ మందా అక్కమ్మ ఈ సందర్భంగా మందా అక్కమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలలో మరియు రహదారుల ఇరువైపులలో మురుగునీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

2.50 లక్షల ఎల్ఓసి అందజేత



నవ తెలంగాణ - వనపర్తి

అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీరంగాపూర్ కు చెందిన భార్గవి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేసిన రూ.2.50 లక్షల విలువైన ఎల్ఓసీని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది అన్నారు.

5 సంవత్సరాలలోపు పిల్లలకు టీకాలు వేయించండి

వనపర్తి రూరల్ : పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపల మీ పిల్లలకు టీకాలు వేయించారని డియం హెచ్ఓ రవిశంకర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఇన్ టెన్సి ఫైట్ విషమ ఇంద్రధనస్సు లో భాగంగా గర్భంతో ఉన్నటువంటి స్త్రీలు మరియు ఐదు సంవత్సరాల లోపు వయస్సు ఉన్నటువంటి పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఈ టీకాలు వేయించుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఇంతవరకు వేయించినటువంటి మీ పిల్లలకు ప్రతి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లలో ప్రభుత్వ ఆసుపత్రులలో 12 రకాల టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఇటుక బట్టీల దగ్గర సంచార గుడిసెల దగ్గర టీకాలు తప్పకుండా వేయడం జరుగుతుందని ఈ టీకాలను వేయడం వల్ల పిల్లలకు ప్రమాదాల నుండి కాపాడవచ్చునని అంటువ్యాధులను నివారించడానికి రోగ నిరోధక శక్తి పెంచడానికి తోడ్పడుతుందని టీకాలు వేసిన తర్వాత అరగంట సేపు వారిని పరిశీలించిన తర్వాత పంపడం జరుగుతుందని టీబి ,డిఫ్తీరియా, కోరింత దగ్గు నియోనేటల్ టెటనస్ మిజిల్స్ రూబెల్లా మొదలగు వ్యాక్సిన్లు మొదటి విడతగా ఈనెల 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు వేయడం జరుగుతుందని రెండో విడతగా సెప్టెంబర్ 11 నుండి 16వ తేదీ వరకు మూడో విడతగా అక్టోబర్ 9 నుండి 14 తేదీ వరకు టీకాలు వేయడం జరుగుతుందని జిల్లా అధికారి డాక్టర్ పరిమళ తెలిపారు టీకాలు వేసినటువంటి వారి యొక్క పేర్లను యూవిన్ యాప్ నందు నమోదు చేయడం జరుగుతుందని వనపర్తి జిల్లాలో టీకాలు వేయించు కొని వారి సంఖ్య 114 మంది గర్భిణీ స్త్రీలు 351 మంది ఉన్నారని తెలిపారు.

అధికార లాంఛనాలతో ఆర్మీ కానిస్టేబుల్ అంత్యక్రియలు

వనపర్తి రూరల్:



అనారోగ్య కారణంగా మృతి చెందిన వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆర్మీ కానిస్టేబుల్ బుచ్చన్న అంత్యక్రియలను ఆదివారం నాడు పోలీసులు అధికార లాంఛనాలతో నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని జంగిడిపురంలో నివాసం ఉంటున్న బుచ్చన్న (52). హకీంపేటలో రాపిడ్ యాక్షన్ పోర్స్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.అయితే గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన అతను శనివారంనాడు రాత్రి వనపర్తిలోని తన నివాసంలో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న బెటాలియాన్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిఎస్పీ.ప్రవీణ్ కుమార్, ఇతర బెటాలియాన్ పోలీసులు వనపర్తికి చేరుకుని. అతని కుటుంబానికి ఓదార్పును ఇచ్చారు అనంతరం జిల్లా కేంద్రంలోని హిందూ స్మశాన వాటికలో పోలీసు అధికార లాంచనలతో గాల్లోకి మూడు రౌడ్లు కాల్పులు జరిపి అధికార లాంఛనాలతో అంత్యక్రియలను పూర్తి చేశారు .వనపర్తి పట్టణ ఎస్ఐ. యుగేందర్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. కాగా, అంత్యక్రియలకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. భార్య లక్ష్మీ దేవి, కుటుంబసభ్యుల రోదనలు ప్రజలను కంటతడి పెట్టించాయి.

'సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం'



నవతెలంగాణ-కల్వకుర్తి

విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ మండిపడ్డారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి సమరభేరి సైకిల్ యాత్ర ఆదివారం కల్వకుర్తి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని సంక్షేమ వసతి గృహాలతో పాటు రెసిడెన్షియల్ పాఠశాలలను వారు సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. విద్యార్థులకు సంబంధించిన మెస్ చార్జీలను పెంచినప్పటికీ నేటికీ అమలు చేయడంలేదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. 18 రోజుల క్రితం మెస్ చార్జీలు పెంచుతూ జీవో జారీ చేసినప్పటికీ ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు రూ.2500కు పెంచాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

నవతెలంగాణ- కల్వకుర్తి



మండల పరిధిలోని పంజాగుల గ్రామానికి చెందిన సాయి బాబు(28) రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడి 3రోజుల పాటు ప్రాణాలతో పోరాడి చివరకు ఆదివారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. మృతుడి తండ్రి బాలయ్య 4నెలల క్రితం కల్వకుర్తి పట్టణంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతని కుమా రుడు నాలుగు నెలలకే మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. 3రోజుల క్రితం కల్వకుర్తి, వెల్దండ మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు సాయిబాబా భార్య 9నెలల గర్భవతిగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కుటుంబంలో భర్తను కోల్పోయిన 4 నెలలకే కొడుకును కూడా కోల్పోయిన తల్లి పడుతున్న బాధ స్థానికులను కంటతడి పెట్టించింది. ఇలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదని పలువురు అభిప్రాయపడ్డారు.


గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం



నవ తెలంగాణ-పదర

గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని పదర జడ్పీటీసీ రాంబాబు నాయక్ అన్నారు. మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ప్రత్యేక నిధులు కోటి రూపాయలతో సీసీ రోడ్డుల పనులను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్‌తోనే అభివృద్ధి జరిగిందన్నారు. గత పాలకుల వల్ల అభివృద్ధికి నోచుకోలేదన్నారు.. వచ్చే ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో కేసీఆర్, అచ్చంపేట నియోజకవర్గంలో గువ్వల బాలరాజు గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జగపతి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, సర్పంచ్ బాజ్, అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముత్యాల యాదవ్, నాయకులు కృష్ణ, అంజిరెడ్డి, ఎల్లయ్య, వెంకటయ్య, సత్యం, అంజి పాల్గొన్నారు.


మైసమ్మ జాతరకు తగ్గిన భక్తుల రద్దీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరధిలోని నాయనోనిపల్లి గ్రామం శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతర ప్రతి ఆదివారం నిర్వహిస్తారు. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక హైదరాబాద్, మహబూబ్‌నగర్, గద్వాల, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల నుంచే కాక కర్నూల్, నంద్యాల నుంచి కూడా భక్తులు వచ్చి కోరిన కోరికలు తీర్చే మైసమ్మ దేవతకు మొక్కులు చెల్లించుకుంటారు. ఈ ఆదివారం మైసమ్మ దేవత జాతరకు భక్తుల రద్దీ తగ్గింది. మైసమ్మ దేవతను 40వేల మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని, హుండీ ఆదాయం రూ.60వేలు వచ్చిందని ఆలయాయి ఈవో రంగారావు తెలిపారు.

సీసీరోడ్డు పనులు పరిశీలించిన కౌన్సిలర్



కొల్లాపూర్ : కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డ్‌లో టీఎన్‌జీఓ, వెంకటేశ్వర టాకీస్ దగ్గర జరుగుతున్న పనులను పరిశీలించిన కాంగ్రెస్ యువజన నాయకుడు కౌన్సిలర్ షేక్ రహీం పాష, మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో 10వ వార్డ్‌లో గల సమస్యలపై అధికారులతో చర్చించి తీర్మానం చేయించారు. టీఎన్‌జీఓ బిల్డింగ్, వెంకటేశ్వర టాకీస్‌కు వెళ్లే మార్గంలో కల్వర్టు నిర్మాణ పనులను మంజూరు చేయించారు. అందులో భాగంగా ఆదివారం టీఎన్‌జీవో బిల్డింగ్ దగ్గర సీసీ రోడ్ పనులను, వెంకటేశ్వర టాకీస్ దగ్గర వెళ్లేదారిలో కల్వర్టు పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అడిగిన వెంటనే 10వ వార్డులో పనులను మంజూరు చేయించినందుకు కౌన్సిలర్ రహీంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాదర్, మస్తాన్, ఖాజా, జాకీర్, బాలరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

భారీగా నిషేధిత నల్లబెల్లం పట్టివేత

- ఆటో సీజ్, పరారీలో నిందితుడు



అచ్చంపేట రూరల్ : అక్రమంగా తరలిస్తున్న నాటుసారా తయారీకి ఉపయోగించే నిషేధిత నల్లబెల్లం, ఆలమును నాటు సారాను పట్టుకోవడం, ఆటోను జప్తు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ కృష్ణ ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం ఆధ్వర్యంలో అచ్చంపేట తాలూకా పరిధిలో నిర్వహించిన రూటువాచ్‌లలో భాగంగా అచ్చంపేట మండలం రాయచోడు, చెన్నారం గ్రామ పరిధిలో ఆటోలో తరలిస్తున్న 270 కిలోల నల్లబెల్లం, 40 కిలోల ఆలమును పట్టుకున్నామని తెలిపారు. నిందితుడు పరారీ కాగా, ఆటోను సీజ్ చేశామని తెలిపారు. అలాగే బల్మూరు మండలం, మంగలికుంటపల్లి గ్రామ పరిధిలో ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న 8లీటర్ల నాటుసారాను స్వాధీనంలోకి తీసుకొని నిందితుడు దేవదారికుంటకు చెందిన రాజును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధిం చిన నాటుసారా తయారికి ఉపయోగించే నల్లబెల్లం అమ్మినా, కొన్నా చట్టరీత్యా నేరమని, శిక్షలు తీవ్రంగా ఉంటాయని ఆయన తెలిపారు. ఎవరు కూడా ఇలాంటి ఘటనలకు పాల్పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ దాడులలో జిల్లా టాస్కోర్స్ టీం సీఐ పరమేశ్వర్, ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్లు బాలరాజు, సతీష్ కుమార్, సిబ్బంది రవి, రాఘవేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..!

- సూచిక బోర్డు లేకుండా రోడ్డు నిర్మాణం
- స్పీడ్ బ్రేకర్లు వెయ్యకపోవడంతో ఇద్దరు మృతి



నవ తెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల పరిధిలో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన క్రింద తాడూరు నుండి రాయిచెడు గ్రామం వరకు పూర్తి రోడ్డు పొడవు 7.26 కిలో మీటర్లు అంచనాల విలువల ప్రకారం 431.50లక్షలలో రోడ్డు మంజూరు చేశారు. బీటీ రోడ్డు పొడవు 5.600 కి.మీ. సీసీ రోడ్డు 1.660 కి.మీ. పైపు కల్వర్టులు-15, స్లాబు కల్వర్టులు-3, కాజ్‌వే-1 రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నారు. రోడ్డు నిర్మాణం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కల్వర్టులు నిర్మాణం 5నెలల క్రితం కొనసాగుతున్నప్పుడు సూచిక బోర్డులు పెట్టకుండా రోడ్డుకు అడ్డంగా భారీగా మట్టిపోసి పనులు కొనసాగించారు. రాత్రి సమయంలో మట్టి గుంతలు వాహనదారులకి కనిపించకపోవడంతో రాయిచెడు గ్రామానికి చెందిన పెనిమెళ్ళ రాములు బైక్‌పైనుంచి కింద పడ్డారు. ఇంకో బైక్ అదుపుతప్పి కింద పడి స్వల్ప గాయాలతో వాహనదారుడు బయటపడ్డారు. రాయిచెడు గ్రామంలో రోడ్డు నిర్మాణం పనుల సమయంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని అధికారులను, సూపర్వైజర్లను, కాంట్రాక్టర్‌ను గ్రామస్తులు కోరారు. ఇక్కడ ప్రమాదం జరిగే అవకాశం ఉందని, స్పీడ్ బ్రేకర్ వేయాలని అధికారులతో మొరపెట్టుకున్నా పెడచెవునపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. గ్రామస్తులు, యువకులు ఎక్కడైతే స్పీడ్ బ్రేకర్ కావాలని అడిగారో అక్కడే ప్రమాదం జరిగి ఇద్దరు చనిపోయారు. ప్రమాదం తర్వాత బాధిత కుటుంబ సభ్యులు తన సొంత ఖర్చులతో స్పీడ్ బ్రేకర్ నిర్మించుకున్నారు. ఇటీవల వర్షానికి రోడ్డు కొతకు గురై ప్రమాదంగా మారింది. భారీ వాహనదారులు గమనించకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు గుర్తించి తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సింగారం, పెనిమెళ్ళ, సీబీ తండా, పూర్యా తండా, సింగారం తండా గ్రామస్తులు, వాహనదారులు కోరుకుంటున్నారు. కల్వర్టు నిర్మాణం చేపట్టి నెలరోజులు కాకముందే కుంగిపోయి గుంతలు ఏర్పడ్డాయి. గుంతలు కనిపించకుండా డస్ట్ పోసి వాహనాలను రాకపోకలు కొనసాగిస్తున్నారు. బుధవారం కల్వర్టు పనులు ప్రారంభించి రోడ్డుకు అడ్డంగా భారీ మట్టి పోశారు. మళ్లీ యధావిధిగా నిర్లక్ష్యం వహిస్తూ సూచిక బోర్డులు పెట్టకుండా వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతూ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. ఇంతకుముందు జరిగిన ప్రమాదాలు, సూచిక బోర్డు డైవర్షన్ వివరాలపై శుక్రవారం సమాచారం కోరగా సంబంధిత పంచాయతీ రాజ్ ఏఈ సందీప్‌రెడ్డి స్పందిస్తూ వీలైనంత తొందరగా టెంపరరీ డైవర్షన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం....



గ్రామంలో బీటీ రోడ్డు వేసినప్పుడు అధికారులకు తరుచుగా బ్రేక్ కట్టలు వెయ్యమని బ్రతిమిలాడిన అధికారులు పట్టించుకోక పోవడం వల్ల మా తల్లికి కారు డీకొనడం వల్ల మరణించింది. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగింది.

-నక్కిర కంటి రంజిత్ కుమార్, రాయిచెడు

చిరుతపులి మృతదేహం లభ్యం

- పులి గోరు, దంతాల స్వాధీనం
- అదుపులో ముగ్గురు నిందితులు, పరారీలో మరొకరు
- జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి



అచ్చంపేట రూరల్ : చిరుతపులి కోర దంతాలు, గోరును విక్రయిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి ఆదివారం మన్ననూరులోని ఈసీసీ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖ అధికారుల తనిఖీలలో భాగంగా కుమ్మరోనిపల్లి రైతు వేదిక దగ్గర చిరుతపులి యొక్క 1 గోరు, 2 కోర దంతాలను అమ్ముతుండగ అటవీ శాఖ అధికారులు వల పన్ని పట్టుకున్నారని తెలిపారు. అనంతరం వారిని విచారించగా 4నెలల క్రితం సోమచెల్క బీట్, క్యాంపు 139, సోమచెల్క సెక్షన్, మద్ది మడుగు రేంజ్‌లో ఒక చిరుతపులి చనిపోయి ఉండగా దాని ఒక గోర్లు, రెండు కోర దంతాలు సేకరించమని నిందితులు తెలిపారన్నారు. నిందితుల నుంచి రెండు కోర దంతాలను, ఒక పులిగోరును స్వాధీనపరచుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. అటవీ వన్యప్రాణులను చంపినా, వాటి యొక్క ఏ పదార్థంను అమ్మినా, కొనుగోలు చేసినా చట్టరీత్యా నేరమన్నారు. తీవ్రమైన శిక్షకు గురవుతారన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలతో వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకుంటుండగా కొందరు డబ్బులకు ఆశపడి ఇలాంటి సంఘటనలకు పాల్పడడం బాధాకరమన్నారు. ఎక్కడైనా వన్యప్రాణుల మృతదేహం కనిపించినట్లయితే వెంటనే సంబంధిత అటవీ అధికారులకు తెలుపాలని కోరారు. వన్యప్రాణుల మాంసం గానీ, గోర్లు, దంతాలను అమ్మే వ్యక్తుల యొక్క సమాచారం తెలియజేయాలన్నారు. వారికి తగు పారితోషికం ఇస్తామని, వారి వివరాలను రహస్యంగా ఉంచుతామని తెలిపారు. వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని దయచేసి వన్యప్రాణులను అటవీ సంరక్షణను కాపాడుటకు సహకారం అందించాల్సిందిగా ప్రజలను జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి కోరారు.

నిందితుల వివరాలు : 1.బోయిన చిన్న ఆంజనేయులు, తండ్రి నర్సయ్య, వృత్తి డిప్యూటీ సర్పంచ్, గ్రామము మద్దిమడుగు, వయసు 37, కులం బీసీ ముదిరాజ్. 2.రాట్లవత్ నరేష్, తండ్రి బాలు, గ్రామం ఇప్పలపల్లి, వయసు 25, కులం షెడ్యూల్ తెగ లంబడ, వృత్తి వ్యాపారం. 3.గుర్రం ఆంజనేయులు, తండ్రి గుర్రం మల్లయ్య, గ్రామం మద్దిమడుగు, వయసు 57, కులం: బీసీ పద్మశాలి, గ్రామపంచాయతి వర్కర్. 4.మండ్లి చిన్న ఈదైయ్యా పరారీలో ఉన్నాడు.

గద్దర్ మృతి పట్ల పలువురి సంతాపం



కల్వకుర్తి టౌన్ : ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ మృతి చెందడం ఎంతో బాధాకరమని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం నవ తెలంగాణతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడం కాకుండా తన ఆట పాటలతో ఉద్యమాన్ని ఉగ్రరూత లూగించారని గుర్తు చేశారు. ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన వార్త వినాల్సిరావడం ఎంతో బాధాకరమన్నారు. భగవంతుడు ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించి గద్దర్ ఆత్మకు శాంతి కలగజేయాలని కోరారు.

కందనూలు : ప్రజా యుద్ధనౌక, కవి, గాయకుడు గద్దర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంపట్ల నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఉద్యమంలో తన పాటతో తెలంగాణ సమాజాన్ని ఉత్తేజ పరిచార న్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ నాయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. గద్దర్ మరణం పట్ల డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి కూడా సంతాపం తెలిపారు.

కొల్లాపూర్ : యుద్ధనౌక, గాయకులు గద్దర్ మరణం బాధాకరమనికొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు అన్నారు. తాడిత, పీడిత ప్రజల కోసం తన గళాన్ని వినిపించిన ప్రజా గాయకుడు గద్దర్ మరణానికి సంతాపం తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం గోసి, గొంగడి వేసి ప్రజల్ని చైతన్య వంతులను చేస్తూ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించిన గద్దర్ మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటు అన్నారు. గద్దర్ మరణం మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.

ప్రజాగాయకుడు గద్దర్‌కు నివాళులు అర్పించిన బీఎస్పీ నాయకులు కొల్లాపూర్ నియోజకవర్గంలో రాష్ట్ర ఈసీ మెంబర్స్ గగనం శేఖరయ్య, కోడిగంటి నరసింహ, జిల్లా అధ్యక్షులు పృథ్వీ రాజు, కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు మునిస్వామి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ 89వ జయంతి



కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం బీసీ సంఘాలు, బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ 89వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్‌కర్నూలు జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, సిద్ధాంత కర్త, అందర్నీ ఏకతాటిపైకి తెలంగాణ ఉద్యమంలో తీసుకువచ్చి సకలజనుల సమ్మె నిర్వహించి తెలంగాణ సాధించడంలో ఎంతో కృషి చేశారన్నారు. జిల్లా విశ్రాంత ఉద్యోగస్తుల కార్యాల యం రాధాక్రిష్ణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకటశెట్టి, మండల కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, కృష్ణయ్య, వేణుగోపాల్, పాండురం గయ్య, సురేందర్, శ్రీనివాసులు పాల్గొని ప్రొఫెసర్ జయ శంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మహనీయుని స్మరించుకుంటూ ఆయన చిత్ర పటానికి డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కల్వకుర్తి టౌన్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఆదివారం పట్టణంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ, విశ్వబ్రాహ్మణుల తాలూకా కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, రాజేందర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ పావని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొల్లాపూర్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను స్మరించుకుంటూ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అనుచరులు, బీఆర్ఎస్ నాయకులు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖరచారి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌరవ చైర్మన్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ



తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ అధ్యక్షులు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన 32వ రోజు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తుమ్మ మహేష్, మండల అధ్యక్షులు ఎండి.సైదులు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, సహాయ కార్యదర్శులు బక్కయ్య, పరశురాములు, యాదమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె రోజురోజుకు మరింత ఉధృతం అవుతుంది. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ఆదివారం కోలాటంతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సీపీఐ(ఎం) నాయకులు చింత ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, జగన్, లక్పతి నాయక్, పరుశరాములు, కృష్ణయ్య పాల్గొన్నారు.

వంగూర్ : మండల కేంద్రములో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు మౌగులాల్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనార్ధన్, బాలనారాయణ, లక్ష్మయ్య, రేణుక పాల్గొన్నారు.

కొల్లాపూర్ : ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి తెలంగాణ గిరిజన సంఘం నాగర్‌కర్నూల్ అధ్యక్షుడు ఎస్.అశోక్



ఆదివారం కొల్లాపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 32 రోజులుగా కొనసాగుతున్న సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ సంపూర్ణ మద్దతు తెలిపారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. సమ్మెలో మండల గ్రామపంచాయతీ కార్మికులకు ప్రజా యుద్ధనౌక, ప్రజాకవి, గాయకుడు గద్దర్ మరణ వార్త విన్న గ్రామపంచాయతీ కార్మికులు రెండు నిమిషాలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు సిద్ధయ్య, గ్రామపంచాయతీ కార్మికులు బిచ్చన్న, ఏ.ఆనంద్, ఎస్.రాములు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల జీవితాల్లో మార్పు తెచ్చిన పూలే దంపతులు



కొల్లాపూర్ : సమాజంలోని అంటరానితనంపై, కుల వివక్షతపై, స్త్రీ విద్యా ఆవశ్యకతపై గళమెత్తి మార్పుకు శ్రీకారం చుట్టిన సంఘ సంస్కర్తలు, నవయుగ వైతాళికులు మహాత్మా జ్యోతీరావు పూలే, సావిత్రీబాయి పూలేలు అని తెలుగు భారతి సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి, కవి, రచయిత వేదార్థం మధుసూదన శర్మ, కవి, రచయిత డా.గుడేలి శీనయ్య అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య రచించిన బహుజన బావుటా(దీర్ఘ కావ్యం), నిర్మల్ పట్టణానికి చెందిన మరో ప్రముఖ కవి డా.దామెర్ల రాములు రచించిన నేను సావిత్రీబాయి పూలేను మాట్లాడుతున్నాను(దీర్ఘ కావ్యం) గ్రంథాలను ఆదివారం ప్రో.జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా, కొల్లాపూర్ పట్టణంలో వారాంతపు సంతలో పట్టణానికి చెందిన కవులు, రచయితలు, బహుజన బిడ్డలైన, వృత్తి పని వారు కూరగాయల అమ్మే ఉరి బక్కన్న, వెంకటమ్మ, పిట్టల శ్రీనివాసులు, తుపాకుల రమేష్ నాయి తదితరులచేత ఆవిష్కరించారు. అనంతరం సమాజ మార్పు కోసం పూలే దంపతులు చేసిన కృషిని కవిత్వ రూపంలో అందించిన కవులు వనపట్ల సుబ్బయ్య, డా.దామెర్ల రాములు గారలకు కవులు, రచయితలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గడ్డికోపుల పరశురాముడు, మాచర్ల మధుసూధన్ గౌడ్ తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.

కందనూలు : బహుజనుల అభ్యున్నతికై జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కుమ్మరి వృత్తిదారుడు లోకేష్ అభిప్రాయపడ్డారు. ప్రాచీన కాలం నుండి చేస్తున్న వృత్తులు నేటి సామ్రాజ్యవాద కాలంలో అంతరించిపోయి కొత్త పోకడలకు దారితీస్తున్నాయని బహుజనుల విద్యకోసం బడులు స్థాపించి, సామాజిక దురాచారాలపై ఎన్నో పోరాటాలు చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని లోకేష్ కొనియాడారు. జోతిరావు పూలే జీవిత పోరాటంపై వచ్చిన కవిత్వం వృత్తి దారునైన నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో గొప్ప విషయమని నా కెంతో ఆనందంగా ఉందన్నారు. నాగర్‌కర్నూల్ ఆదివారం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన వనపట్ల సుబ్బయ్య రచించిన "బహుజన బావుటా" మహాత్మ జ్యోతిరావు పూలే దీర్ఘకావ్యం, డాక్టర్ దామెర రాములు రచించిన "నేను సావిత్రీబాయి పూలేను మాట్లాడుతున్నాను" దీర్ఘకవితలను నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధి వెండబెట్ల గ్రామంలో కుమ్మరి వామి దగ్గర బహుజన శ్రామికుడు కుమ్మరి లోకేష్ చేతులమీదుగా ఆవిష్కరించారు. మంతటిగ్రామ శివారులో గొర్ల మందకాడ గొర్లకాపరి పర్వతాలు నాగేంద్రమ్మ చేతుల మీదుగా, జూనియర్ కళాశాల ముందు చెప్పులను తయారు చేస్తున్న చర్మకారుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. వేరువేరు సందర్భాలలో వేరువేరు వృత్తి దారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి వహీదాన్, అరసం కార్యవర్గ సభ్యులు కల్వకోల్ మద్దిలేటి, నెలపొడుపు సాహిత్య వేదిక గౌరవాధ్యక్షులు కందికొండ మోహన్, దళిత సమాఖ్య అధ్యక్షులు ఎదిరేపల్లి కాశన్న, బ్రహ్మాచారి, మహమ్మద్, ఖాజా పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్ పథకం

కొల్లాపూర్ : లక్ష రూపాయల ఎల్ఓసీని అందచేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాతృమూర్తి బీరం బిచ్చమ్మ కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన సురేందర్ మోకాళ్ళ ఆపరేషన్ కోసం తమ పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించగా స్పందించి సీఎంఆర్ఎఫ్ పథకం కింద లక్ష రూపాయల ఎల్ఓసీని మంజూరు చేయించారు. వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఎల్ఓసీని బీరం బిచ్చమ్మ అందజేశారు. ఎల్ఓసీని మంజూరు చేయించినందుకు సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యేకు సురేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రాయిచెడులో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరికలు

నవ తెలంగాణ-ఉప్పునుంతల

మండలంలోని రాయిచెడి గ్రామంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మండల అధ్యక్షులు కట్ట అనంతారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో కొంత మంది నాయకులకు బీఆర్ఎస్ చేస్తున్న విధానాలు అటు రాష్టంలో కేసీఆర్ ఇటు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న మోసపూరిత వాగ్దానాలు వినలేక అమాయకమైన రైతులు, ప్రజలతో ఇంత నాటకం ఉంటుందా అని భావించి 10మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దొడ్ల సత్యనారాయణ, జూలూరి శీనయ్య, కోట్రా చిన్నయ్య,నోముల లింగమయ్య, తొలచిన్న నారయ్య, నోముల ఆంజనేయులు, తొల బాలయ్య, ఇంజమురి చంద్రయ్య, ఇంజమురి నిరంజన్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



కొల్లాపూర్ : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి బోయల ఆత్మ గౌరవ సభకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. 1956 కంటే ముందు ఎస్టీ జాబితాలో ఉన్న బోయలను నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి రాజకీయ కుట్రలతో బీసీ జాబితాలో చేర్చారని విమర్శించా రు. అడవులు నమ్ముకొని బతికిన జాతులను నాడు ఎస్టీ జాబితాలో కలపడం అన్యాయమన్నారు. రాయలసీమ, ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాంతంలో 45లక్షల జనాభా ఉన్న వాల్మీకిలకు ఎస్టీ రిజర్వేషన్ లేక ఎన్నో ఏళ్ళుగా విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోతున్నారన్నారు. వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఏళ్ల నుంచి ఉద్యమాలు చేస్తున్నా ఆధిపత్య పాలకులు రాజకీయంగా వాడుకున్నారు తప్ప, న్యాయం చేయలేదన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ చెల్లప్ప కమీషన్ రిపోర్ట్ ఆధారంగా వాల్మీకి బోయలు, ఖాయితీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నారే తప్ప, కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో దోపిడీ పాలన పోవాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బహుజనులందరు రాజకీయంగా ఒక్కటై అన్ని ఆధిపత్య పార్టీలను ఓడించాలన్నారు. పట్టణంలో మహాత్మా పూలే విగ్రహం నుంచి సభాస్థలి వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. సభలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు గగనం శేఖరయ్య, నర్సింహా జిల్లా ఇంచార్జ్‌లు యోసెఫ్, నాగన్న, బ్రహ్మయ్య, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, జిల్లా మహిళ కన్వీనర్ విద్యారాణి, కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు మునిస్వామి, మహిళ కన్వీనర్ సరస్వతి, అసెంబ్లీ ఇంచార్జ్‌లు వెంకటేష్ నాయుడు, నౌసోళ్ళ గోపాల్, కొత్తపల్లి కుమార్, శ్రీనివాస్ యాదవ్, మోహన్ రెడ్డి, కొయ్యల శ్రీనివాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల
4
సోమవారం 7 ఆగస్టు 2023



మహాధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



జోగులాంబ గద్వాల : కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీలలో జిల్లా కేంద్రాలలో నిర్వహించనున్న మహాపడావ్ (మహాధర్నా)లో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి కోరారు. ఆదివారం గద్వాల సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద హమాలీల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నదని అన్నారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ తదితర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నదని ఆరోపించారు. తొమ్మిదేళ్ల మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ అఖిల భారత కార్మిక సంఘాల పిలుపులో భాగంగా క్విట్ ఇండియా డే ప్రచార క్యాంపియన్‌ను ఆగస్టు 9 10 తేదీలలో మహా పడావ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిగిలిన షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతన జీవోలు వెంటనే ప్రకటించి అమలు చేయాలని అన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలని, మోటార్ వెహికల్ యాక్ట్ 2019 ని, ఎలక్ట్రిసిటీ బిల్లు 2022ను వాపస్ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఇన్ కమ్ టాక్స్ పరిధిలో లేని అసంఘటిత రంగ కార్మికులకు నెలకు రూ.7500లు చెల్లించాలని, అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీతో సహా యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీంను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ , ఆశా, మధ్యాహ్న భోజనం లాంటి స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించడంతో పాటు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. దేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్ ను పెంచి విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలని, పెట్రోల్, డీజిల్ పై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని తగ్గించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహాధర్నాలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గద్వాల బజార్ హమాలీ యూనియన్ అధ్యక్షులు మజ్జిగ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నరసింహులు, కోశాధికారి తిరుపతన్న, నాయకులు రఘు, బాలకృష్ణ, రంగన్న, లక్ష్మన్న, వెంకటేష్, కళ్యాణ్, రామకృష్ణ, బాలరాజు, వీరేష్, వెంకటన్న పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధికి కృషి : ఎంపీపీ



ధరూర్ : కేటీదొడ్డి గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కేటీదొడ్డి ఎంపీపీ మనోహరమ్మ, జెడ్పీటీసీ రాజశేఖర్, వైఎస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు అన్నారు. ఆదివారం కేటిదొడ్డి మండలం యర్సన్‌దొడ్డి గ్రామానికి మంజూరైన 6 యూనిట్ల రెండో విడత గొర్రెలు పంపిణీలో భాగంగా లబ్ధిదా రులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేతి వృత్తులను, కులవృత్తులను అస్సలు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులకు పెద్దపీట వేసి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గొల్లకురుమలు సద్వినియేగం చేసుకోవాలని సూచించారు. గొల్ల కురుమల కుటుంబాలను ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆర్.ఉరుకుంద, మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్, యర్సన్ దొడ్డి సర్పంచు గోపాల్ యాదవ్, సోంపురం సర్పంచ్ తిక్కన్న, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ..

నారాయణపేటటౌన్ : హర్ ఘర్ తిరంగాలో భాగంగా భారత ప్రభుత్వం నారాయణపేట తపాల శాఖ ఆధ్వర్యంలో రూ.25లకు జాతీయ జెండాను విక్రయిస్తున్నట్లు నారాయణపేట తపాల శాఖ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని హెడ్ తపాలా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రాంచ్ తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలు లభించునని తెలిపారు. ఆన్లైన్లో జాతీయ జెండాను బుక్ చేసుకున్నట్లయితే ఇంటి వద్దకే జాతీయ జెండా అందించడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ మహబూబ్ నగర్ బీ.నంద తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కాంగ్రెస్ నాయకులు శివకుమార్‌రెడ్డి



ధన్వాడ : జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన ధర్నాకు ఆయన మద్దతు తెలిపిన మాట్లాడారు. కార్మికులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో గత 32 రోజులుగా ధర్నా చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్‌ను గద్దె దించితే తప్పా న్యాయం జరగదని, ధన్వాడ మండల గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన ఉద్యమానికి నేను సైతం మీతోనని ఎలాంటి నిరాశ నిస్పృహలకు గురికాక డిమాండ్లు నెరవేర్చే వరకు విశ్రమించేది లేదని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యమిస్తున్న కార్మికులకు తనవంతు బాధ్యతగా సహాయ, సహకారాలందిస్తానని పేర్కొన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను నెంవేర్చాలని కోరారు. లేనిచో కార్మికుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ భద్రత , పనికి తగ్గ వేతనం , జీఓ.నం.51 , మల్టిపర్పస్ విధానం రద్దు అనేక అంశాలు క్రోడీ కరించి సరికొత్త విధానంతో వారి భవిష్యత్‌ను కాంగ్రెస్ పార్టీ తీర్చిది ద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉసు బాలకృష్ణ , జట్రం లక్ష్మయ్య , చిట్టెం రాఘవేందర్ రెడ్డి ,జుట్టల ఆనంద్ , చిట్టెం సత్య రెడ్డి , ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బోయిన్పల్లి రాము, వెంకటాపురం గోవర్ధన్ గౌడ్, ఒగ్గు వెంకట్రాములు క్రాంతి , యూ సుఫ్ ఖదీర్ , నరేందర్, నారాయణపేట మండల అధ్యక్షుడు, మాజీ ఎం పీపీ సదాశివరెడ్డి, బాలరెడ్డి , సలాఉద్దీన్, అచ్చుబాబు ,బోయ నర్సి ములు,ఆశన్న, ఖానసాబ్,రాజు,వీ.రాము,వార్డుసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు



నారాయణపేటటౌన్ : భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామ హైస్కూల్లో విద్యా, వైజ్ఞానిక తరగతులను ఆదివారం ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ జెండా ఆవిష్కరణ చేసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. రాష్ట్రంలో నేటికీ 24,000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ గా ఉన్నాయని, నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకుని వచ్చే విద్యా విధానం ప్రాథమిక స్థాయిలో ఫౌండేషన్ కోర్సు పేరుతో అంగన్వాడీ వ్యవస్థను రద్దు చేసి విద్యారంగాన్ని మరింత కార్పొరేట్ శక్తుల చేతిలో కి వెళ్తుందని అన్నారు. అరెస్సెస్ ఎజెండాలో భాగంగా సిలబస్ లో మార్పులు చేసి బీజేపీ చరిత్రను వక్రీకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్, మాజీ నాయకులు నారాయణ, నర్సింహులు, నరేష్, రాకేష్, శ్రీకాంత్, భూమిక, స్వాతి, స్వాజన్య,శిరీష, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సార్ ఆశయాలను కొనసాగిద్దాం

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్

జోగులాంబ గద్వాల : ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఐడీఓ సీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ సార్ 89 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన సేవలను కొని యాడారు. తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తెలంగాణా ఉద్యమ సిద్ధాంత కర్త అని, ఉద్యమ స్ఫూర్తిని, సేవలను కొని యాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించి ందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏవో భద్రప్ప, ఇన్‌చార్జ్ బీసీ వెల్ఫేర్ అధికారి శ్వేత ప్రియదర్శిని, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్‌కు ఘన నివాళి..

నారాయణపేట టౌన్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 89వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త తొలితరం ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 1969 తొలి తరం తెలంగాణ ఉద్యమంలో, నాన్ ముల్కీ ఉద్యమంలో, ఇడ్లీ, సాంబార్ గోబ్యాక్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ ప్రజల యాస, బాషా, సంస్కృతులు, జీవన విధానం పై పూర్తి అవగాహన ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ప్రసంగాలు చేశారని అన్నారు. జయశంకర్ సార్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు.కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఎస్పీ సీసీ శ్రీ కాంత్ రెడ్డి, ఆర్ఐ క్రిష్ణయ్య, ఆర్ఎస్ఐ శివశంకర్, అర్మడు రిజర్వ్ పోలీస్, ఎస్బీఐ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమ సిద్ధాంత కర్త జయశంకర్‌సార్..


నారాయణపేటటౌన్‌లో..

తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 89వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ కే. వనజ ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ యాచించే దశ నుంచి శాసించే దశకు చేరాలని తలపించిన మహనీయుడు జయశంకర్ సార్ అని, తన జీవితాన్ని ఉద్యమ భావజాల వ్యాప్తికి తెలంగాణ కోసమే అంకితం చేసిన మహా నుభావుడు జయశంకర్ సార్ అని అన్నారు. సార్ ఆశయ సాధన కోసం నిరం తరం శ్రమిస్తున్న మన సీఎంతో మనమందరం కలసి పని చేయాలని అన్నారు.


జోగులాంబ గద్వాలలో..

తెలంగాణ ఉద్యమ చుక్కా..

తెలంగాణ అవసరాన్ని, ఆవశ్యకతను అనేక వేదికలపై చాటి తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషి చేసిన తెలంగాణ ఉద్యమ చుక్కా అని పట్టణ అధ్యక్షులు విజయసాగర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొపెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి వెన్నెముక్కలా నిలిచిన మహనీయుడు జయ శంకర్ సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్,పట్టణ ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి చెన్నారెడ్డి, నాయకులు గందే చంద్రకాంత్, కౌన్సిలర్లు, శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి, శేఖర్ రెడ్డి,బండి శివరాం రెడ్డి, సతీష్‌గౌడ్, అలెనుర్ వినోద్, వార్డు అధ్యక్షులు శశి,రఘు, వెంకటేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం : ఎంపీపీ

ఉండవల్లి : ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి సహకారంతో మానవపాడు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నేను ఎంపీపీ అయినప్పటి నుంచి ఇప్పటివరకు మండలాన్ని అనుకున్నంతగా అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామరెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభి వృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలోని సమస్యలన్నింటినీ ఎమ్మెల్సీకి వివరించడంతో ఆయన పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రోడ్లు , పంచాయతీరాజ్ వైద్యం ,విద్య రంగాల్లోనూ మండల అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. మద్దూరు గ్రామం పంచాయతీ పనులు పూర్తిచేసిన సర్పంచ్ తీర్మానం ఇవ్వకపోవడం వలన నేటికీ అభివృద్ధి కుంటు పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ ఎంపీటీసీలు మిషన్ భగీరథ నీళ్ల, పైపులైన్ పనులపై ప్రశ్నించారు. ఎస్సీ



వర్గాలకు ఉచిత కరెంటు ఇవ్వడం లేదని, అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సర్పంచ్‌ల సంఘం అధ్య క్షులు ఆత్మలింగారెడ్డి సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఉపాధి అధికారులు మొ క్కలు నాటుతున్న పర్యవేక్షణ చేయడం లేదని మండిపడ్డారు. సిబ్బంది టీ ఏ లు పనిచేయడం లేదని వారన్నారు. తెలంగాణ దశాబ్ద ఉత్సవాలు చేపట్టిన రైతు వేదికలో భోజనాలు వడ్డించిన ఇంతవరకు బిల్లులు రాలేదని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం రోడ్లు పూర్తిగా దెబ్బతి న్నాయని, పనులు తొందరగా చేపట్టాలని అధికారులను కోరారు. ఈ సమావేశానికి గైహాజరైన అధికారులపై ప్రభుత్వ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసి డెంట్ సోమన్న, ఎంపీడీవో రమణారావు, సూపరింటెండెంట్ రామకృష్ణ , ఆయా శాఖల మండల అధికారులు , పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమరశీల విద్యార్థి ఉద్యమాల సారథి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం, విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమాలు సాగించాలని, విద్యా వ్యవస్థను ప్రైవేటీకరిస్తున్న పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని రాష్ట్ర కార్యదర్శి రాజు, ఏపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బీ. ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం టీఎన్జీవో భవన్లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యకర్తల సమావేశం శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులుతో పాటు మాజీ జిల్లా నాయకులు హాజరై మాట్లాడారు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బెనరాస్ విశ్వవిద్యాలయంలో జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలో ఏఐఎస్ఎఫ్ ఏర్పడి, ఈ దేశ స్వాతంత్ర్యం కోసం విద్యార్థుల భవిష్యత్ కోసం ఆవిర్భవించి ఆనాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యా ప్రవేటి కరణకు వ్యతిరేకంగా, శాస్త్రీయ విద్యా విధానంకై,విద్యా ఉపాధి హక్కుల సాధనకై నిరంతరం అవిశ్రాంతంగా పోరాటాలు సాగిస్తున్నదని తెలిపారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదవాళ్లకు విద్యని అందకుండ కార్పొరేట్ సంపన్న శక్తులకు విద్యను వ్యాపారంగా ధారదత్తం చేస్తూ కార్పొరేటీకరణ చేస్తున్నాయని విమర్శించారు. దేశభక్తి, సామాజిక సేవ, ఉపాధి కల్పన అంశాలను, శాస్త్రీయ దృక్పథాన్ని విస్మరించి, నేడు కులం, మతం ,మూఢత్వం విద్వేషాల వైపు విద్యను, విద్యార్థులను నడిపిస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యా విధానం కేజీ నుంచి పీజీ వరకు సరైన సౌకర్యాలు టీచింగ్ స్టాఫ్ ఫెసిలిటీస్ లేక కొట్టుమిట్టాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లలో గదులు లేక బాత్రూంలు, టాయిలెట్లు , కిటికీలు , దుప్పట్లు సరైన పోషకాహారం లేక విద్యార్థులు మందకొడిగా చదువులను కొనసాగిస్తున్నారన్నారు. ఈ పేద విద్యార్థుల పట్ల పాలకులు మాయమాటలు తప్ప నిధులు కేటాయించి వారి సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాల కళాశాలల్లో సరైన టీచర్స్ లేక అధ్వానమైన పరిస్థితిలో ప్రభుత్వ విద్య కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం విద్యార్థుల సీట్ల కేటాయింపు పై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులు ఒక చేతిలో పుస్తకం ఒక చేతిలో జండా పట్టుకొని ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు గంటా పరేష్ బాబు, ఎస్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రైల్వే పాషా ,ఉప్పేరు కృష్ణ, బంగారు మురళి, నల్లకుంట మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న తదితరులు మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివ,ప్రవీణ్ రాజ వర్ధన్, వీరశేఖర్ హనుమంతు నరేంద్ర యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.



పోతుల వెంకన్న ఆశయాలను కొనసాగించాలి

- సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ

ఊట్కూర్ : పోతుల వెంకన్న ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని బిజ్వార్ గ్రామ మాజీ ఎంపీటీసీ, రైతు కూలి ఉద్యమ నాయకుడు పోతుల వెంకన్న 12వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరేగింపు నిర్వహించి భగత్ సింగ్ చౌరస్తాలో ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ గ్రామ కార్య దర్శి సిద్దు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథాపార్టీ రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ , మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీమ్ మాట్లాడుతూ పోతుల వెంకన్న గ్రామానికి, సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. దోపిడీ, పీడన లేనటువంటి సమాజం కావాలని కోరుకున్నాడన్నారు. కుల వివక్షతకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. వెంకన్న ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమైనవని, వెంకన్న కలలుగన్న దోపిడీ లేని సమ సమాజం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింలు , పార్టీ నాయకులు వెంకటరెడ్డి, సిద్దు , గోవర్ధన్ రెడ్డి, నరసింహ , పిరికి రాములు , రవి , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





పంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

- మండల అధ్యక్షుడు పరుశురాం

ఊరుకొండ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు పరుశురాం డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ,వర్కర్స్ యూనియన్, జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 32వ రోజు సమ్మెలో భాగంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు జగన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాములన్న, మల్లమ్మ, తిరుపతమ్మ, పరుషరామ్, బాలస్వామి, బాలయ్య, జంగయ్య, బాల్ చెన్నమ్మ, బాలమ్మ ఆంజనేయులు, జంగయ్య, చెన్నయ్య, నారాయణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతికి సీపీఐ(ఎం) సంతాపం

జోగులాంబ గద్వాల : విప్లవ కవి, రచయిత, ప్రజా గాయకుడు గద్దర్ (అలియాస్ విఠల్ రావు) గుండెకు సంబంధించిన సమస్యలతో హాస్పిటల్‌లో చేరి చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందారు. గద్దర్ మరణం పట్ల సీపీఐ(ఎం) జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాలకోసం అనేక పాటలు రాయడంతో పాటు తన ఆట, పాట ద్వారా ప్రజా యుద్ధనౌకగా పేరు పొందారని పేర్కొన్నారు. ఆయనపై హత్యాయత్నం సందర్భంగా ఇప్పటికీ వెన్నెముకలో తూటా ఉన్నా ఖాతరుచేయకుండా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన గళాన్ని వినిపించారని అన్నారు. ఆయన వేషధారణ ప్రజలను ఆకర్షించేదని, ప్రభుత్వం, మావోయిస్టుల మధ్య జరిగిన శాంతి చర్చలలో కీలకపాత్ర పోషించారన్నారు. గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని గద్దర్ మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేరు నరసింహ సంతాపం వ్యక్తం చేశారు.

గద్దర్ మృతి ఉద్యమాలకు తీరని లోటు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

అలంపూర్ : ప్రజా యుద్ధనౌక ప్రముఖ గాయకుడు గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. బాల్యం నుంచి తుది శ్వాస వరకు కష్టజీవుల తరఫున కాళ్లకు గజ్జలు కట్టి గొంతు ఎత్తి ఆలపించిన ప్రముఖ గాయకుడు, రచయిత, కవి గుమ్మడి విట్టల్ రావు గద్దర్ మరణం సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ గద్వాల జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలియజేసింది.ఆదివారం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు మారేన్న, జిల్లా కార్యదర్శి రాజు ఆయన మృతి పట్ల ఘన నివాళులర్పిస్తూ ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజలు తన గానంతో చైతన్య పరచిన గొప్ప నాయకుడని ఆనాడు టీ మాస్ ఉద్యమంలో ఆయన దాదాపు100 సభలలో పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహాజన పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో, కేవీపీఎస్ నిర్వహించిన ఆత్మగౌరవ యాత్రలో, పూలే అంబేద్కర్ జాతరలో పాల్గొన్నారని గుర్తు చేశారు. కుల వివక్ష, అంటరానితనం అంతం చేయడంతో పాటు కుల నిర్మూలన కోసం కృషి చేయడమే ఆయనకు మనం కల్పించే నిజమైన నివాళి అని అన్నారు.

పురుగుల మందు తాగి.. రైతు ఆత్మహత్య

ఉండవల్లి : పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉండవెల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ అయ్యన్న తెలిపిన వివరాల ప్రకారం..పుల్లూరు గ్రామానికి చెందిన రైతు శ్యాం బాబు(48) ఐదుగురు సంతానం ఈ మధ్యకాలంనే కుమారుడు చనిపోవడంతో మానసిక స్థితిలో మందు తాగుతూ ఉండే వారని, భార్యాభర్తల మధ్య మద్యం సేవించి నప్పుడల్లా గొడవలు జరుగుతూ ఉండేవని, దీంతో ఆయన మనస్థాపానికి గురై శనివారం సాయంత్రం వేళలో ఇంట్లోనే ఉన్నా పురుగుల మందు పంట పొలానికి తీసుకొని పోయి సేవిం చినట్లు తెలిపారు. తాగి వచ్చి ఇంటి దగ్గర పడిపోవడంతో కుటుంబ సభ్యులు గమ నించి అపరిస్థితిలో ఉన్న ఆయన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలి ం చారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు ఏఎస్ఐ తెలిపారు. ఆయనకు భార్య , తమ్ముడు కుటుంబ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. తమ్ముడు రవికుమార్ ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించారు.

కాంగ్రెస్ నాయకుడిని విమర్శించడం తగదు

- కాంగ్రెస్ మండల నాయకులు కొక్కు శంకర్



ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విషయాలపై విమర్శించడం సరైంది కా దని కాంగ్రెస్ మండల నాయకులు కొక్కు శంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఊట్కూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందని గ్రామాలపై ప్రశ్నిస్తే వ్యక్తిగతల విషయాలు మాట్లాడడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ మారని మా నాయకుడైన వీరారెడ్డి తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డిపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. తమ నాయకులపై విమర్శించే స్థాయి మీకు లేద న్నారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధిపై రోడ్లపై ప్రశ్నిస్తున్నాం.. దానికి సమాధానం చెప్పక తమపై వ్యక్తిగత విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు.తమ నాయకుడు సొంత గ్రామమైన తీ లేరు వెళ్లి అక్కడ అభివృద్ధి చూద్దాం. ఎవరు అభివృద్ధి చేశారో? అక్కడే తేల్చుకుందాం అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులపై మాట్లాడే ముందు నోరు అదు పు లో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లే పల్లి అశోక్ , పెద్దజట్రం రమేష్ , నారాయణ , బలరాం, అంజాత్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు విశిష్ట పురస్కారం

కందనూలు : సికింద్రాబాద్ డ్రీమ్ లాండ్ గార్డెన్ లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఏ డిస్ట్రిక్ పురస్కార్ అవార్డ్స్ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ద్వారా బ్లడ్ క్యాంప్స్,డయాబెటిక్ క్యాంప్స్, కంటి పరీక్షలు ముఖ్యంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టినందుకు లయన్స్ క్లబ్ 320 డిస్టిక్ గవర్నర్ జూలూరి రఘు చేతుల మీదుగా లయన్ తిప్ప శ్రీనుకి పురస్కార్ అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ, అధ్యక్షులు ప్రేమ్ కుమార్ రెడ్డి తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ అవార్డు శ్రీను అందుకోవడం సంతోషకరంగా ఉందని క్లబ్ సభ్యులు తెలిపారు.